ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 17-03-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల రిజర్వేషన్ కి సంబంధించిన మూడు కీలక బిల్లులను తెలంగాణ శాసనసభ ఈరోజు ఆమోదించింది.
2. SC, ST, BC, minority వర్గాల యువతకు స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రారంభించింది.
3. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెడుతూ శాసనసభ ఈరోజు బిల్లును ఆమోదించింది.
4. ఎస్ఎల్బిసి సొరంగంలో చిక్కుకున్న ఏడుగురిని కనుగొనేందుకు ఈవేళ 24 రోజున గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

---------------------------------

**BILLS:**

తెలంగాణ వెనుకబడిన తరగతుల గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 2025, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025,

వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల విద్యా సంస్థలు రాష్ట్ర సేవ సంస్థల్లో నియామకాల్లో రిజర్వేషన్ బిల్లు 2025 లను ఈరోజు తెలంగాణ శాసనసభ ఆమోదించింది. ఈరోజు శాసనసభ సమావేశంలో మూజువాని ఓటు ద్వారా ఈ బిల్లులను ఆమోదించారు. తెలంగాణలో వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్లు అమలు చేసే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకుని కోరెందుకు ప్రతిపక్ష నాయకులు కలిసి రావాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**(CM sound byte)**

చర్చలో పాల్గొన్న BRS కరీంనగర్ MLA గంగుల కమలాకర్ తమిళనాడులో బీసీ రిజర్వేషన్ లు అమలౌతున్న తీరు గురించి సవివరంగా మాట్లాడారు.

**DESK**

------------------------------

**SCHEME:**

SC, ST, BC, minority వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందించే రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రారంభించింది. అర్హులైన అభ్యర్థులు 3 లక్షల రూపాయల వరకు రుణాల కోసం ఈ రోజు నుంచి ఏప్రిల్ 5 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్వయం ఉపాధి పథకాన్ని అయిదు లక్షల మంది యువజనులు వినియోగించుకుంటారని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ స్వయం

ఉపాధి పథకంలో భాగంగా అర్హులైన ఐదు లక్షల నిరుద్యోగ యువతకు 50 వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక భరోసాను అందిస్తామని అన్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను జూన్ రెండవ తేదీన ప్రకటిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు అలాగే ఈ పథకం కింద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వారి  జనాభా శాతం ఆధారంగా ఆర్థిక భరోసాను అందిస్తామని ప్రకటించారు.

**--------- బైట్ -----------**

**SDP**

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

-----------------------------

**CM-RENAMING:**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరు మారుస్తూ ప్రవేశపెట్టిన బిల్లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాలకు పేరు మార్చామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు లాంటి తదితర ప్రముఖుల పేర్లను విశ్వ విద్యాలయాలకు పెట్టామని ఆ దిశలోనే తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తున్నామని తెలిపారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని, వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలని అన్నారు.

**MIDDAY**

-----------------

**KTR:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో విఫలమయ్యారని రాష్ట్రంలో ఆర్థిక మాంద్య పోకడలకు కారణమయ్యారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో కోతలను తారక రామారావు ఖండించారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని మెరుగుపరిచే వ్యూహాలు లేవని ఆరోపించారు. అలాగే రేవంత్ రెడ్డి విధానాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని బలహీన పరుస్తున్నాయని ఆరోపించారు.

**PN**

------------------------

**WALKOUT:**

తాము శాసనసభలో లేవనెత్తే ప్రశ్నల్లో మార్పులు చేయడం లేదా వాటిని విస్మరించడం జరుగుతోందని ఆరోపిస్తూ అఖిలభారత మజ్లీస్ సభ్యులు ఈవేళ శాసనసభ నుంచి వాకౌట్ చేశారు. శాసనసభ పనితీరు పట్ల కూడా వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిందని, జీరో అవర్ ప్రారంభిస్తున్నామని స్పీకర్ జి ప్రసాద్ కుమార్ ప్రకటించడంతో మజ్లిస్ శాసనసభా పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ అభ్యంతరం తెలియజేశారు ఆయన ప్రస్తావించిన అన్ని అంశాలను రేపు చర్చకు చేపడతామని స్పీకర్ హామీ ఇచ్చినప్పటికీ ఎజెండాలో మిగిలిన ప్రశ్నలను కూడా వాయిదా వేయాల్సిందని,

ప్రశ్నోత్తరాల సమయాన్ని ముగించకుండా ఉండాల్సిందని అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అనంతరం తమ పార్టీ సభ్యులు వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

**DESK**

-------------------------

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------

**ARREST:**

జర్నలిస్టులు రేవతి పొగడదండ, తన్వి యాదవ్ లను అరెస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు KT Rama Rao తీవ్రంగా విమర్శించారు. పత్రికా స్వేచ్ఛపై ఇది దాడి అంటూ మన ముఖ్యమంత్రి ఎమర్జెన్సీ నాటి ఆలోచనా ధోరణితో పాలిస్తూ, అసమ్మతి గొంతు నొక్కేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, MLC దాసోజు శ్రవణ్ తో కలిసి ఆయన ఈరోజు మహిళా జర్నలిస్టులను చంచల్ గూడా మహిళా కారాగారంలో కలుసుకున్నారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందుకు వారిని అరెస్ట్ చేశారు.

**PN**

-------------------------

**ASSEMBLY:**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన ప్రదర్శనలను నిషేధిస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల పట్ల నిరసనగా అసెంబ్లీని ముట్టడించేందుకు ప్రయత్నించిన బీ ఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు ఈరోజు అరెస్టు చేయడంతో శాసనసభలో ఉద్రిక్తత నెలకొంది విద్యార్థి సంఘాల సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శాసనసభ సమీపంలో ధర్నా నిర్వహించారు నిరసనలో భాగంగా వారు తమ డిమాండ్లతో అసెంబ్లీ దిశగా వెళ్లేందుకు ప్రయత్నిస్తుండడంతో అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు పరిస్థితి చేయి దాటి పోకుండా కార్యకర్తలు అందరిని నిర్బంధించారు.

ఇదిలా ఉండగా ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్లో ఆర్ట్స్ కాలేజీలో బంద్ కి పిలుపునిచ్చిన అనేకమంది విద్యార్థులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది . పెద్ద సంఖ్యలో పోలీసులు ఆర్ట్స్ కాలేజ్ భవంతిలోకి ప్రవేశించి ఐదుగురు ఏబీవీపీ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు కూడా ఆ ఉత్తర్వులు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ర్యాలీ నిర్వహిస్తుండగా వారిని పోలీసులు అరెస్ట్ చేశారు .

**PTC**

--------------------------

**SLBC:**

నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్బీసి సొరంగంలో చిక్కుకున్న ఏడుగురిని కనుగొనేందుకు ఈవేళ 24 రోజున గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి దక్షిణ మధ్య రైల్వే, జాతీయ విపత్తు నిర్వహణ దళం, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, సింగరేణి కాలరీస్ rat మైనర్స్ మొదలైన సంస్థల సిబ్బంది అవసరమైన సామాగ్రితో గాలింపు జరుపుతున్నట్లు అధికార ప్రకటనలో తెలియజేశారు. ఈ గాలింపులో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి , వివిధ రంగాల్లో నిపుణుల సలహా మేరకు గాలింపు కొనసాగిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

**PTC/NK**

---------------------------

**ములుగు జిల్లా**

రాష్ట్రీయ బాల్ స్వస్త్య కార్యక్రమం ద్వారా కళ్ళ సమస్యలు ఎదుర్కొంటున్న స్కూల్ విద్యార్థులకు ఈ రోజు ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర కళ్ల జోడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1429 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని,1218 మందికి కంటి సమస్యలు గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా కళ్ళ జోడ్లు పంపిణీ చేశామని ఆకాశవాణి కి తెలిపారు.

**SOUND BYTE వైద్యాధికారి గోపాల్ రావు**

**PTC**

------------------------

**WEATHER:**

రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది వచ్చే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి మార్పులు ఉండవని ఆ తర్వాత మూడు రోజులు స్వల్పంగా ఉష్ణోగ్రతలు తగ్గుతాయని కేంద్రం పేర్కొంది రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మంగళవారం స్వల్పం నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 40.3 డిగ్రీల సెల్సియస్ అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్ జిల్లాలో నమోదయింది.

**PN**

------------------------

**TIRUMALA:**

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు ఆధారంగా ఈ నెల 24 వ తీదీ నుంచి శ్రీవారి vip దర్శనాలను పునరుద్ధరిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి Chandrababu Naidu ఆదేశాల మేరకు, TTD చైర్మన్ B.R. Naidu ప్రయత్నాల వల్ల ఇది సాధ్యపడింది. కొత్త నిర్ణయం ప్రకారం తెలంగాణ ప్రతినిధుల సిఫారసుతో వచ్చిన వారికి సోమవారాలు, మంగళ వారాలు VIP Break దర్శనం కల్పిస్తారు. 300 రూపాయక ప్రత్యేక దర్శనం అదే పద్ధతిలో బుధవారం గురువారం ఉంటుంది.

**PN**

-----------------------